RNI Regd No. 06225/99

## సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | ఆత్మకథ | 240.00 |
| 2. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 320.00 |
| 3. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు - 3 భాగాలు | 750.00 |
| 4. | పరివ్రాజకుల కరదీపిక | 180.00 |
| 5. | నవయుగ సాహిత్యము | 180.00 |
| 6. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 140.00 |
| 7. | రహస్య జ్యోతిర్విద్య | 60.00 |
| 8. | ప్రాక్టికల్ థియాసఫీ | 50.00 |
| 9. | ఆహారాన్ని అమృతంగా మార్చండి | 40.00 |
| 10. | టైమ్ మేనేజ్‌మెంట్ | 25.00 |
| 11. | విశిష్ట యోగసాధనలు - 1 | 25.00 |
| 12. | విశిష్ట యోగసాధనలు - 2 | 30.00 |
| 13. | కుబేర ముద్ర | 30.00 |
| 14. | శ్రీసూక్తము | 20.00 |

**ప్రతులకు :**

| | | |
|---|---|---|
| ✧ గురు సీతారామ్ | హైదరాబాద్ | 90106 47325 |
| | భీమవరం | 90106 47325 |
| ✧ శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె | 90309 80315 |
| ✧ శ్రీమతి కె. సౌజన్య | విశాఖపట్నం | 98858 74477 |
| ✧ శ్రీ జి. చెన్నకేశవరావు | విజయవాడ | 98485 82301 |

2019 నాటికి ఈనాటి స్కూళ్ళు, కాలేజీలు, బ్యాంకులు ఉండకపోవచ్చు
తద్వారా భూమి స్వర్గంగా మారవచ్చు
లేదా మానవజాతి భూమి మీద నుండి ఎగిరిపోవచ్చు

# స్వర్ణయుగము

నూతన యుగపు మాసపత్రిక

www.swarnayugam.in

### మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ ఇచ్చిన ఆఖరి సందేశము

హింస, కాలుష్యము, నిర్లక్ష్యము
మరో 30 ఏళ్ళు ఇలాగే కొనసాగితే,
మనం భూమిని వదిలి వెళ్ళాల్సిన
పరిస్థితి ఏర్పడుతుంది.



రూ. 40.00 ఆగస్టు 2015 116

## విషయ సూచిక


| | |
|---|---|
| ✧ ఆత్మశక్తి సముపార్జన సాధనా తరగతులు | 4 |
| ✧ దేవమానవుల జీవిత విధానము అవగాహనా శిబిరము | 6 |
| ✧ స్వర్గీయ డా॥ అబ్దుల్ కలామ్ ఇచ్చిన ఆఖరి సందేశము | 16 |
| ✧ ఆరవ మహా వినాశనం ముంచుకొస్తోంది | 20 |
| ✧ భూమిపై సశరీరముగా ఉన్న కల్కి అవతారము | 26 |
| ✧ గురు పరంపరే కల్కి అవతారము | 48 |



సంపుటి - 10 సంచిక - 8

స్వర్ణయుగము మాసపత్రిక

సంవత్సర చందా : రూ. 500.00
కంట్రిబ్యూషన్ 1000.00
ఫోన్ నెం. : 90106 47325
78421 33860

చందా పంపించవలసిన చిరునామా :
పి. సీతారాముడు
కోమటిగుంట, సీసలి (పోస్టు),
కాళ్ల మండలం, ప.గో. జిల్లా - 534 237.

ఆంధ్రా బ్యాంక్, భీమవరం బ్రాంచ్ ఎకౌంట్
నెం. 00461 00110 20050
IFSC Code : ANDB 0000046

Printed and Published by P. Sita Ramudu and Printed at Akhanda Gurusatta Printers, Komatigunta and Published at Komatigunta, Kalla Mandal, W.G. Dt., A.P.
Editor : P. Sita Ramudu







ఈ దిగువ పరిజనుల సౌజన్యముతో ఈ సంచిక వెలువడినది

| | |
|---|---|
| శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె |
| శ్రీమతి జి. జయప్రద | హైదరాబాద్ |
| శ్రీమతి కె. సౌజన్య | విశాఖపట్నం |
| శ్రీ జి.వి. సత్యనారాయణ | ముంబాయి |
| శ్రీ జి. చెన్నకేశవరావు | ఉండవల్లి సెంటరు |

పై పరిజనులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు

గురు సీతారామ్

# ఆత్మశక్తి సముపార్జన సాధనా తరగతులు

15.8.15 నుండి 20.8.15 వరకు

మాస్టర్ ఆర్.కె. చేతనత్వ విజ్ఞానకేంద్రము (ఆర్‌కె సెంటర్),
ఎర్రగడ్డ, హైదరాబాద్ వారిచే ఈ సాధనా తరగతులు
ఈ దిగువ ప్రదేశములలో నిర్వహించబడును

ఈ సాధనా తరగతులకు ఎటువంటి రుసుము లేదు.
అందరూ ఆహ్వానితులే!

ప్రస్తుతము భూమి మీద మరియు
మానవ సమాజంలోను నెలకొనివున్న పరిస్థితులు ఎటువంటివి అంటే,
మనలో ఆత్మశక్తి లేదా దైవీశక్తి జాగరణ చెందితే తప్ప
నిండు నూరేళ్ళ మానవ జీవితాన్ని హాయిగా, ఆనందంగా జీవించలేము.

నిండు నూరేళ్ళ జీవితాన్ని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించడానికి కావలసిన ఆత్మశక్తి సముపార్జన సాధనలను మన భారతీయ యోగులు అనేక విధానాలలో అందజేశారు.

ఈ సాధనా విధానాలకు సంబంధించిన అవగాహన హైదరాబాద్‌లోని ఈ దిగువన పేర్కొన్న ప్రదేశములలో జరుగు తరగతులలో వివరించబడును.



| | |
|---|---|
| 15.8.15 | : గ్రీన్ పార్క్ కాలనీ, కర్మన్‌ఘాట్ వద్ద |
| సా. 3.00 - 5.00 | వివరాలకు : శ్రీమతి వి. పద్మ<br>ఫోన్ నెం. 99080 25139 |
| 16.8.15 | : తిలక్ నగర్, న్యూ నల్లకుంట |
| సా. 400 - 6.00 | వివరాలకు : శ్రీ ఏ. ఉదయ భాస్కర్<br>ఫోన్ నెం. 94928 49026 |
| 17.8.15 | : కాకతీయ నగర్, హబ్సిగూడ |
| మ. 11.00 - 1.00 | వివరాలకు : శ్రీమతి వి. వసంత<br>ఫోన్ నెం. 76808 86777 |
| 18.8.15 | : గాయత్రీ టవర్స్, మదీనగూడ |
| సా. 6.00 - 8.00 | వివరాలకు : శ్రీమతి ఆర్. కనకదుర్గ<br>ఫోన్ నెం. 94907 54071 |
| 19.8.15 | : గాయత్రీ గార్డెన్స్, తార్నాక |
| మ. 2.00 - 4.00 | వివరాలకు : శ్రీమతి ఆర్. అలివేలు మంగతాయారు<br>ఫోన్ నెం. 76808 86777 |
| 20.8.15 | : రిలాక్స్ యోగా సెంటర్, నల్లకుంట |
| మ. 11.00 - 12.00 | వివరాలకు : శ్రీమతి ఆర్. సుమా పటేల్<br>ఫోన్ నెం. 99666 95081 |

# దేవమానవుల జీవిత విధానము అవగాహనా శిబిరము

22.8.15 మరియు 23.8.15 తేదీలలో

ఉ॥ 10.00 నుండి సా॥ 5.00 వరకు

మాస్టర్ ఆర్.కె. చేతనత్వ విజ్ఞానకేంద్రము (ఆర్‌కె సెంటర్),
వేంకటేశ్వర కాలనీ, ఎర్రగడ్డ, హైదరాబాద్ నందు
ఈ అవగాహనా శిబిరము నిర్వహించబడును

శిబిర రుసుము :
రెండు రోజులకు రూ. 1000.00

ఈనాటి మానవ సమాజము యొక్క

ఆలోచనా విధానము

ఆర్థిక విధానము

విద్యా విధానము

సాధారణ నర మానవుడిని
స్వార్థపూరితుడైన జంతు మానవుడిగా దిగజార్చి వేస్తున్నాయి.



పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే,
"మానవజాతి యొక్క అస్తిత్వమే
ఇంక భూమి మీద ఉండదు"

అని పరమ గురువులు, మహాత్ములే కాదు,
అబ్దుల్ కలామ్ వంటి మేధావులు కూడా హెచ్చరిస్తున్నారు.

**ఇప్పుడు భూమి మీద ఎటువంటి పరిస్థితి ఏర్పడింది అంటే,**

సాధారణ మానవుల యొక్క ప్రయత్నాలతో
మానవ సమాజాన్ని ఇంక రక్షించలేము.

కేవలం దేవ మానవుల యొక్క అలౌకిక ప్రయత్నాలు
మాత్రమే మానవజాతిని రక్షించగలవు.

మరి అటువంటి నిస్వార్థపరులైన దేవమానవులు
భూమి మీద ఉన్నారా?

"ఉన్నారు!"

❀ "నిస్వార్థంతో జీవిస్తోన్న ప్రతిభావంతులైన దేవమానవులు ప్రస్తుతం భూమి మీద 2 లక్షలు మంది ఉన్నారు."

-- "కానీ ఈ సంఖ్య కనీసం 10, 15 కోట్ల మంది అయితే తప్ప మానవజాతిని కాపాడలేము" అని మాస్టరుగారు (డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు) ఒక సందర్భంలో తెలియజేశారు.

సాధారణ నర మానవుడు
దేవ మానవుడిగా పరిణతి చెందాలి అంటే,
అతనిలో "గురు చేతనత్వము"
అభివృద్ధి చెందాలి.

❀ గురు చేతనత్వము మూడు శక్తులతో కూడుకొని ఉంటుంది.

① బ్రాహ్మీ శక్తి - సృజనాత్మకత

② వైష్ణవీ శక్తి - సద్వినియోగము

③ శాంభవీ శక్తి - నిస్వార్థత

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీగురువేనమః

సృజనాత్మకత
సద్వినియోగము
నిస్వార్థత

మనిషిలో ఈ మూడు లక్షణాలు
ఎంతగా ప్రోది చెందుతూ ఉంటాయో,
అంతగా అతనిలో ఆ "గురు చేతనత్వము" లేదా
"దేవమానవ చేతనత్వము" ప్రోది చెందుతూ ఉంటుంది.



① మనిషిలో ఉండే "సృజనాత్మకత"
అతని యొక్క "ఆలోచనా విధానాన్ని"
ప్రభావితం చేస్తూ ఉంటుంది.

② మనిషిలో ఉండే "సద్వినియోగిత" గుణము
అతని యొక్క "ఆర్థిక విధానాన్ని"
ప్రభావితం చేస్తూ ఉంటుంది.

③ మనిషిలో ఉండే "నిస్వార్థత"
అతని యొక్క "విద్యా విధానాన్ని"
ప్రభావితం చేస్తూ ఉంటుంది.

కానీ ఈనాటి సగటు మనిషిలో ఈ మూడు లక్షణాలు
పూర్తిగా లుప్తమై పోయాయి అనే చెప్పవచ్చు.

❀ మానవ సమాజంలో నిజమైన "సృజనాత్మకత" ఉండివుంటే,
ఈనాటి వాతావరణ కాలుష్యాన్ని,
సమాజంలో నెలకొని ఉన్న అశాంతిని,
సమాజాన్ని చుట్టుముడుతోన్న మొండివ్యాధుల్ని
తొలగించడానికి అవసరమయ్యే క్రొత్త క్రొత్త పరిస్థితుల్ని సృష్టించే
ఆలోచనా విధానాన్ని మన సమాజం అనుసరించి ఉండేది.

కానీ దురదృష్టవశాస్తూ, ఈ క్రొత్త పరిస్థితుల్ని సృష్టించే ఆలోచనా విధానానికి సమాజం నుంచి సమర్థన లభించడం లేదు.

దీనికి కారణం మన "ఆలోచనా విధానం"లో
"సృజనాత్మకత" లేకపోవడమే.

మానవ సమాజంలో నిజమైన "సద్వినియోగిత" గుణము ఉండివుంటే, భూమి మీద వాతావరణ కాలుష్యం ఇంతగా పెరిగివుండేది కాదు.

భూమిలో ఉండే వనరుల్ని విచ్చలవిడిగా త్రవ్వేస్తూ, భూమిని గుల్లచేస్తోన్న పరిస్థితి వచ్చివుండేదికాదు.

ధనమే ధ్యేయంగా జీవించే పరిస్థితి మనిషికి ఏర్పడేది కాదు.

ఒకప్పుడు ఏదైనా ఒక వస్తువుని తయారు చేస్తే, అది కొన్ని తరాల పాటు ఉపయోగపడేది.

ఇప్పుడు అంతా "యూజ్ అండ్ త్రో" "ఉపయోగించు - పారవేయ్" అనే సిస్టమ్‌ని అనుసరిస్తున్నాం.

చివరకు మానవ శరీరాన్ని కూడా
"యూజ్ అండ్ త్రో" గానే ఉపయోగిస్తున్నాం.

అందుచేతనే వైద్యశాస్త్రం ఎంతగా అభివృద్ధి చెందుతోన్నా అంత కంటే అనేక రెట్ల వేగంతో అనారోగ్యాలు పెరిగిపోతున్నాయి.

ఒకప్పుడు చాలా మందికి స్వర్గీయ అబ్దుల్ కలాంకి లభించినట్లు "అనాయాస మరణమే" ఉండేది.

ఇప్పుడు ఏదో ఒక రోగంతో కృంగి కృశించి చనిపోయేవాళ్ళే తప్ప అనాయాస మరణాన్ని పొందేవాళ్ళు చాలా అరుదుగా కనిపిస్తున్నారు.

***ఈ "దుర్వినియోగం"లో మానవజాతి ఎంత పరాకాష్టకు చేరుకుంది అంటే,***

చివరకు మానవజాతే కనుమరుగు అయ్యే పరిస్థితి ఏర్పడింది.



కానీ దురదృష్టవశాస్తూ ఈనాటి ప్రభుత్వాలు "ఆర్థిక విధానాలు" పేరుతో ఈ దుర్వినియోగాన్ని పెంచిపోషించడానికి అహరహమూ కృషి చేస్తున్నాయి.

ఎందుకంటే,

ప్రజలు వనరుల్ని, వస్తువుల్ని ఎంతగా దుర్వినియోగం చేస్తే, ప్రభుత్వాలకు అంతగా పన్నుల ఆదాయం వస్తుంది.

ఆ పన్నుల ఆదాయంతో తమ తమ అధికారాలను సుస్థిరం చేసుకోవచ్చు.

***ఈనాటి ఆర్థిక విధానాలు పెంచిపోషిస్తోన్న ఈ దుర్వినియోగం ఎంత తీవ్రస్థాయికి చేరుకుంది అంటే,***

"ఆరవ మహా వినాశనం ముంచుకొస్తోంది!
ఈ మహా వినాశనానికి కారకులు మానవులే!"

"ఐదవ మహా వినాశనంలో
డైనోసార్స్ కనుమరుగు అయినట్లే,
ఈ ఆరవ మహా వినాశనంలో
మానవులు కనుమరుగు అవుతారు!"

అని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

"సద్వినియోగం" అనే సూత్రం ఆధారంగా
ఆర్థిక విధానాలకు రూపకల్పన జరిగినప్పుడు మాత్రమే
మానవజాతి ఈ మహావినాశనం నుండి తప్పించుకోగలుగుతుంది.

**విద్యావిధానం యొక్క లక్ష్యం ఏమిటంటే,**

"ఆత్మవత్ సర్వభూతేషు"
అనే భావనను మనిషి దర్శించేలాగా చేయాలి.

అఖండ మండలాకారంగా ఉండే
ఆ "గురు చేతనత్వాన్ని" దర్శించే విధంగా
మనిషిని తీర్చిదిద్దేదే "అసలైన విద్య".

అన్ని ప్రాణులలోనూ ఆ ఆత్మే ఉంది!
అన్ని ప్రాణులలోనూ ఆ గురువే ఉన్నాడు!
అన్ని ప్రాణులలోనూ ఆ భగవంతుడే ఉన్నాడు!
అన్ని ప్రాణులు కూడా నా వంటివే!
నేను ఎంతో, నా సాటి ప్రాణి కూడా అటువంటిదే!

నా అవసరాలు తీరడమే కాదు,
నా సాటి ప్రాణి అవసరాలు కూడా తీరాలి!

ఈ నిస్వార్థత,
ఈ పారమార్థిక గుణం
విద్య వలన మనిషిలో అభివృద్ధి చెందాలి.



స్వార్థం మా పరమార్థం గమయ।
స్వార్థం నుండి పరమార్థం వైపు నడిపించు!

విద్య మనిషిని
జంతు లక్షణమైన స్వార్థం నుండి
దేవ మానవ లక్షణమైన నిస్వార్థత వైపు నడిపించాలి.

**కానీ దురదృష్టం ఏమిటంటే,**
**ఈనాటి మన విద్యావిధానం ఎలా ఉంది అంటే,**

నిస్వార్థపరులను కూడా
స్వార్థపరులుగా మారుస్తోంది.

నిస్వార్థపరులైన అమాయకపు బాలబాలికలలో
వ్యక్తిగత స్వార్థాన్ని పెంచిపోషిస్తోంది.

**ప్రతీ పిల్లవాడికి మన విద్యావిధానం ఏమని ప్రబోధిస్తుంది అంటే,**

నువ్వు బాగా చదివితే "నీకు" మంచి ర్యాంకు వస్తుంది.
నువ్వు బాగా చదివితే "నీకు" మంచి ఉద్యోగం వస్తుంది.
నువ్వు బాగా చదివితే "నీవు" బాగా అభివృద్ధి చెందుతావు.

**దీనితో ప్రతీ పిల్లవాడి యొక్క అంతరంగములో**

"నాకే" మంచి ర్యాంకు రావాలి.
"నాకే" మంచి ఉద్యోగం రావాలి.
"నేనే" బాగా అభివృద్ధి చెందాలి అనే స్వార్థ చింతన ప్రబలిపోతోంది.

***రానున్న రోజులలో భూమి మీద మానవజాతి మనుగడ సాగించాలి అంటే,***

ఈనాటి మన ఆలోచన, ఆర్థిక, విద్యా విధానాల స్థానంలో, దేవమానవుల యొక్క జీవిత విధానం ప్రాచుర్యం పొందాలి.

సృజనాత్మకత, సద్వినియోగిత, నిస్వార్థతతో కూడిన దేవమానవుల జీవిత విధానం గురించి అవగాహన కల్పించుటతో పాటు,

ప్రపంచంలో ఈ దేవమానవ సమాజ నిర్మాణం దిశలో వస్తోన్న మార్పులు గురించి అవగాహన కల్పించుటకుగాను ఈ "దేవమానవుల జీవిత విధానము" అనే అవగాహనా శిబిరము ఈ దిగువ టైమ్ టేబుల్‌తో ఏర్పాటు చేయబడుచున్నది.

పరిజనులు అందరూ తప్పక పాల్గొనవలసినదిగా కోరుచున్నాను.

గురు సీతారామ్

**సమయ సారిణి (టైమ్ టేబుల్)**

| | | |
|---|---|---|
| ఉ. | 10.00 - 10.30 | ధ్యానము |
| | 10.30 - 11.00 | దైవీ ప్రణాళిక |
| | 11.00 - 11.30 | దేవ మానవుల ఆలోచనా విధానము |
| | 11.30 - 12.00 | ప్రపంచంలో వస్తోన్న మార్పులు - చర్చ |
| మ. | 12.00 - 2.00 | ఆహార సాధన, విశ్రాంతి |
| | 2.00 - 2.30 | దేవ మానవుల ఆర్థిక విధానము |
| | 2.30 - 3.30 | ప్రపంచంలో వస్తోన్న మార్పులు - చర్చ |
| | 3.30 - 4.00 | దేవ మానవుల విద్యా విధానము |
| | 4.00 - 4.30 | ప్రపంచంలో వస్తోన్న మార్పులు - చర్చ |
| సా. | 4.30 - 5.00 | ధ్యానము |



15.8.15 నుండి 20.8.15 వరకు జరిగే

ఆత్మశక్తి సముపార్జన సాధనా తరగతులు

మరియు

22.8.15, 23.8.15 తేదీలలో జరుగు

దేవమానవుల జీవిత విధానము

అవగాహనా శిబిరము

ఈ దిగువ పరిజనుల సౌజన్యముతో జరుగుచున్నవి.

| | |
|---|---|
| శ్రీ పి. వేణుగోపాలరావు | హైదరాబాద్ |
| శ్రీమతి కె. తేజశ్రీ | హైదరాబాద్ |
| శ్రీ ఎమ్. నారాయణరావు | హైదరాబాద్ |
| శ్రీమతి ఏ. శ్రీలక్ష్మి | హైదరాబాద్ |
| శ్రీమతి ఏ. శారద | హైదరాబాద్ |

పై పరిజనులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు

గురు సీతారామ్



# స్వర్గీయ డా॥ అబ్దుల్ కలామ్ ఇచ్చిన ఆఖరి సందేశము

"హింస,
కాలుష్యము,
నిర్లక్ష్యము
మరో 30 ఏళ్ళు ఇలాగే కొనసాగితే,
మనం భూమిని వదిలి వెళ్ళాల్సిన
పరిస్థితి ఏర్పడుతుంది."

-- డా॥ అబ్దుల్ కలామ్



"ఈనాటి మన ఆర్థిక వ్యవస్థ, విద్యా వ్యవస్థలను మార్చుకుంటే
భూమి స్వర్గంగా మారుతుంది!

లేదా, భూమి మీద నుండి మానవజాతి ఎగిరిపోతుంది!"

ఇటువంటి విషయాలను పత్రికలో తరచుగా ప్రస్తావిస్తూవుండటం పరిజనులకు తెలిసిందే.

*ఈ విషయాలను గురించి కొంత మంది మిత్రులు
నాతో ఏం చెబుతూ ఉంటారంటే,*

"మీరు, మీ మాస్టరుగారు చెబుతోన్నట్లు
అంత పెద్ద పెద్ద మార్పులు ఏమీ జరగవండి!

ఇప్పుడు ప్రపంచం ఎలాగ నడుస్తోందో,
అలాగే నడుస్తుంది తప్ప పెద్దగా మార్పేమీ రాదు!" అంటూ ఉంటారు.

సాధారణంగా అందరికీ ఉండే అభిప్రాయం ఇదే.

కానీ ఈ పెనుమార్పులు గురించి మాస్టరుగారులాంటి మహాత్ములే కాదు, అబ్దుల్ కలాం వంటి మేధావులు కూడా హెచ్చరిస్తున్నారు.

స్వర్గీయ అబ్దుల్ కలామ్ 27.7.15 న షిల్లాంగ్‌లోని ఐఐఎమ్‌లో మాట్లాడుతూ మరణించిన విషయం మనకు తెలిసిందే.

ఆయన చివరి సారిగా ఇచ్చిన ఉపన్యాసం యొక్క
అంశం ఏమిటో తెలుసా?

కొంచెం ఊపిరి బిగబెట్టి చదవండి.

"జీవించటానికి అనుకూల గ్రహంగా భూమి"



అబ్దుల్ కలామ్‌తో ఆయన సలహాదారు సృజన్‌పాల్ సింగ్

---

"మనిషి జీవించటానికి భూమి అనుకూల గ్రహంగా ఉండాలి అంటే, మనం ఏమి చేయాలి?"

ఇదీ ఆయన మాట్లాడదలుచుకున్న అంశం.

ఆయన తన చివరి ఉపన్యాసాన్ని ప్రారంభించిన రెండు నిముషాలకే వేదిక మీద కుప్పకూలిపోయారు.

ఆయన రెండు నిముషాలలో ఏమి చెప్పారో తెలియదుకాని,

ఆయన ఏమి చెప్పదలుచుకున్నారో, ఆ ఉపన్యాసం ఇవ్వటానికి ముందు ఆయన సలహాదారు శ్రీ సృజన్‌పాల్ సింగ్‌తో చర్చించారు.

ఈ వివరాలు 29.7.15 నాటి "సాక్షి" దినపత్రికలో వెలువడ్డాయి.

❋ హింస, (ఆలోచనా విధానము)
కాలుష్యము, (ఆర్థిక విధానము)
నిర్లక్ష్యము (విద్యా విధానము)
మరో 30 ఏళ్ళు ఇలాగే కొనసాగితే,
మనం భూమిని వదిలి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.



-- పార్లమెంట్ సమావేశాలు తరచూ ప్రతిష్టంభనకు గురవుతున్నాయి.

-- ఇది సరికాదు. అభివృద్ధి రాజకీయాల కోసం పార్లమెంట్ సజావుగా సాగేలా క్రియాశీలక మార్గాలు కనుక్కోవాలి.

❦ షిల్లాంగ్ ఐఐఎమ్ విద్యార్థులకు ఈ అసైన్‌మెంట్ ఇస్తాను"

అని ఆ చర్చలో సృజన్‌పాల్ సింగ్‌తో శ్రీ కలామ్ చెప్పారు.

తన చివరి ఉపన్యాసంలో శ్రీ కలామ్ ఇవ్వదల్చుకున్న సందేశం అది.

అందుచేత మాస్టరుగారులాంటి మహాత్ములే కాదు,
అబ్దుల్ కలాంవంటి మేధావులు కూడా
భూమి మీద మానవజాతి యొక్క అస్తిత్వం గురించి హెచ్చరిస్తున్నారు.

❋❋❋

---

ప్రయాణంలో జరిగిన చర్చ మరీ ప్రత్యేకమైంది.

పంజాబ్‌లో ఉగ్రవాదుల దాడిపై కలాం ఆందోళన వ్యక్తం చేశారు. షిల్లాంగ్ ఐఐఎంలో మాట్లాడాల్సిన 'జీవించటానికి అనుకూల గ్రహంగా భూమి' అన్న విషయంపై చర్చించాం. హింస, కాలుష్యం, నిర్లక్ష్యం మరో 30 ఏళ్లు ఇలాగే కొనసాగితే.. మనం భూమిని వదిలి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. "పార్లమెంట్ సమావేశాలు తరచూ ప్రతిష్టంభనకు గురవుతున్నాయి. ఇది సరికాదు. అభివృద్ధి రాజకీయాల కోసం పార్లమెంటు సజావుగా సాగేలా క్రియాశీలక మార్గాలు కనుక్కోవాలి. షిల్లాంగ్ ఐఐఎం విద్యార్థులకు ఈ అసైన్‌మెంట్ ఇస్తా"నని కలాం అన్నారు. ఉపన్యాస మందిరానికి చేరు

... తెలిపారు. నేను ఆయన పాదాలకు చివరి నమస్కారం చేశాను. కలాం ఒకసారి నన్నోమాట అడిగారు. నిన్ను ప్రజలు ఎలా గుర్తుపెట్టుకోవాలని కోరుకుంటావు..అని.. అదే ప్రశ్నను నేనాయన్ను అడిగాను. 'రాష్ట్రపతిగానా, శాస్త్రవేత్తగానా, రచయితగానా, క్షిపణి పితామహుడిగానా, ఇండియా 2020గానా, టార్గెట్ 3బిలియన్‌గానా..?' అని ఆయన ఒకే మాట చెప్పారు. 'టీచర్‌గా' అని. ఆయన అనుకున్నట్లుగానే ఆయన తుది ప్రయాణం టీచర్‌గానే విద్యార్థులకు బోధన చేస్తుండగానే సాగిపోయింది. మనిషి వెళ్లిపోయాడు. కానీ ఆయన మిషన్ కొనసాగుతుంది. లాంగ్‌లివ్ కలాం.

మీకు రుణపడిన విద్యార్థి
సృజన్‌పాల్‌సింగ్

29.7.15 నాటి సాక్షి దినపత్రికలోని నుండి

# ఆరవ మహా వినాశనం ముంచుకొస్తోంది

- ఇప్పటి దాకా ఐదు ఉత్పాతాలు
- డైనోసార్లు అంతరించిపోయింది అలాంటి ఉత్పాతంలోనే!

> ఈ ఆరో వినాశనానికి కారకులు మానవులే!

సమాజం ఏమైపోయినా నాకు సంబంధం లేదు!
ప్రపంచం ఏమైపోయినా నాకు సంబంధం లేదు!
నేను బాగా బ్రతికితే చాలు!

అనే స్వార్థపూరితమైన నిర్లక్ష్యధోరణి మానవ సమాజంలో ఎంతగా ప్రబలి పోయింది అంటే,

మానవ సమాజం వినాశనం దిశగా పయనిస్తోంది అని ఎంత మంది మేధావులు నెత్తీనోరూ కొట్టుకుంటున్నా, వినిపించుకునే స్థితిలో ఎవరూ లేరు.

ప్రపంచం ఏ విధంగా ఒక మహావినాశనం దిశగా ప్రయనిస్తోందో తెలిపే ఒక ఆర్టికల్ 28.6.15 నాటి "ఆంధ్రజ్యోతి" దినపత్రికలో వెలువడింది.





28.6.15 నాటి "ఆంధ్రజ్యోతి" దినపత్రిక నుండి

"మహా వినాశనం ముంచుకొస్తోంది" అనే శీర్షికతో వెలువడిన ఆ వ్యాసం లో, శ్రీమతి ఎలిజబెత్ కోల్‌బెర్ట్ అనే జర్నలిస్ట్ వ్రాసిన

"ద సిక్స్‌త్ ఎక్స్‌టింక్షన్"
(ఆరవ మహావినాశనం)

అనే విశ్లేషాత్మక గ్రంథంలో ఇంతకు ముందు భూమి మీద జరిగిన ఐదు మహా వినాశనాలు గురించి, రాబోయే ఆరవ మహావినాశనం గురించి ఇచ్చిన వివరాలను తెలియజేశారు.

"ద సిక్స్‌త్ ఎక్స్‌టింక్షన్" అనే పుస్తకానికి
ఈ సంవత్సరం "కాల్పనికేతర సాహిత్యం" విభాగంలో
"పులిట్జర్" బహుమతి దక్కింది.

మంచు యుగాలు (భూమి మీద మంచు పేరుకుపోవడం),
అగ్ని పర్వతాలు బ్రద్దలవటం,
అంతరిక్షం నుండి గ్రహ శకలాలు వచ్చిపడటం,
ఇలాగ కారణాలు ఏమైనప్పటికీ,

- గడచిన 50 కోట్ల సంవత్సరాల కాలంలో
  భూమి మీద ఐదు సార్లు మహా విలయాలు సంభవించి

  భారీ ఎత్తున జీవజాతులు
  తుడిచి పెట్టుకుపోయాయి అని,

  "ఆరవ వినాశనం" రాబోతున్నదని

ఆ పుస్తకంలో ఆమె విశ్లేషించారు.



- ఆరవ మహా వినాశనం ఇప్పటికిప్పుడే మన జీవిత కాలంలోనే జరగకపోయి నప్పటికీ,

  అతి త్వరలోనే ఆ దుర్దినం దాపురించే అవకాశం ఉంది
  అని ఆమె విశ్లేషిస్తున్నారు.

ఆ ఆరవ వినాశనానికి
ప్రకృతి ఉత్పాతాలు కాకుండా,
మనిషే కారకుడు అవుతాడు

అని ఆమె స్పష్టం చేస్తున్నారు.

- గడచిన 100 సంవత్సరాలలో అంతరించిపోయిన జీవులకు
  ఆ దుస్థితి పట్టటానికి ఏకైక కారణం "మనిషే"
  అని ఆమె స్పష్టంగా చెబుతున్నారు.

అసలు మనిషి ఆరో మహా వినాశనం గురించి
స్పష్టంగా గుర్తించే సమయానికే
భూమి మీద ఉన్న జీవరాశుల్లో
మూడో వంతు అంతరించిపోతాయి

అని ఆమె ఆ పుస్తకంలో తెలియజేశారు.

ఇంతకు ముందు వచ్చిన ఐదు మహా వినాశనాలు గురించి ఆంధ్రజ్యోతి పత్రికలో తెలియజేసిన వివరాలను ఈ దిగువన ఒకసారి పరిశీలిద్దాం.

**(ప్రారంభం ........)**

**మొదటి మహా విలయం**

- ✳ 45 - 44 కోట్ల సంవత్సరాల కిందట భూమిపై మొదటి మహా విలయం సంభవించింది.
- -- ఈ మహా విలయంలో భూమి మీద ఉన్న జీవరాశుల్లో 60 - 70% జీవ జాతులు నశించిపోయాయి.
- -- ఆ తరువాత మిగిలిన జీవులు కాలూ చెయ్యీ కూడదీసుకుని మళ్లీ మనుగడ సాగించడం ప్రారంభించాయి.

**రెండవ మహా విలయం**

- ✳ 37 - 36 కోట్ల సంవత్సరాల క్రిందట మరోసారి మహాప్రళయం సంభవించింది.
- -- మొదటి విలయం ధాటికి తట్టుకొని మనుగడ సాగించిన 30 శాతం జీవుల్లో మళ్లీ 70% మేర తుడిచిపెట్టుకుపోయాయి.
- -- ఈ దశ దాదాపు 2 కోట్ల సంవత్సరాల పాటు కొనసాగింది.

**మూడవ మహా విలయం**

- ✳ 25 కోట్ల సంవత్సరాల క్రిందట మూడో ఉత్పాతం సంభవించింది.
- -- ఇది ఇప్పటి దాకా భూమి మీద సంభవించిన అది పెద్ద మహా విలయం.



- -- ఈ దశలో భూమి మీద ఉన్న జీవజాతుల్లో 96% దాకా ఆనవాళ్లు లేకుండా పోయాయి.
- ✳ ఈ వినాశానికి శాస్త్రజ్ఞులు పెట్టిన పేరు గ్రేట్ డయింగ్!
- -- అప్పుడు సర్వనాశనమైపోగా మిగిలిన 4% జీవజాతుల నుంచి పుట్టినవే ఇప్పుడు భూమి మీద మిగిలినవి.

**నాలుగవ మహా విలయం**

- ✳ 20 కోట్ల సంవత్సరాల క్రిందట నాలుగో మహా విలయం సంభవించింది.
- -- ఈ విలయంలో భూమి మీద మిగిలిన జీవుల్లో మరో 70% నుంచి 75% మేర నశించిపోయాయి.

**ఐదవ మహా విలయం**

- ✳ 6.6 కోట్ల సంవత్సరాల క్రిందట ఈ ఐదవ మహా విలయం సంభవించింది.
- -- ఈ విలయంలో మరో 75% జీవజాతులు నశించాయి.
- ✳ భూగోళంలోని రాక్షస బల్లులన్నీ (డైనోసార్స్) అంతరించిన కాలమదే.
- ✳ ఆ తర్వాత భూమి మీద క్షీరదాలు, పక్షుల సంతతి పెరిగింది.

*(...... ముగింపు)*

**రాబోయే ఆరవ మహావినాశనాన్ని నివారించాలి అంటే,**

కనీసం 10, 15 కోట్ల మంది మానవులు "సృజనాత్మకత, సద్వినియోగిత, నిస్వార్థత" కలిగిన దేవమానవులుగా పరిణతి చెందవలసిన అవసరం ఉంది.

# భూమిపై సశరీరముగా ఉన్న కల్కి అవతారము

(22.2.02 నుండి 2.3.02 వరకు సప్త ఋషి ఆశ్రమం, గుంటూరులో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఇచ్చిన ఉపన్యాసాలు నుండి)

ప్రపంచం యొక్క కాలగమనంలో
2000 వ సంవత్సరానికి సంపూర్ణ మానవజాతికి
జరగబోతూ ఉన్నదని ఎదురు చూసిన
ఒక అద్భుత సంఘటన జరిగిపోయింది.

❀ కానీ దానిని మనం గమనించలేదు అన్నది తెలపటానికి
గత రెండు నెలలుగా నేను ప్రయత్నం చేస్తున్నాను.

-- ఆ సంఘటనను మీరు అర్థం చేసుకోవటమే కాకుండా,
మీరు దానిని ఇతరులకు కూడా తెలపాలి.

❀ 2000 వ సంవత్సరానికి ప్రపంచం ఎదురు చూసిన
ఆ అద్భుత సంఘటన జరగటం వలన

-- రాబోయే సంవత్సరాలలో
అతి స్పష్టంగా రామరాజ్య స్థాపన జరుగుతుంది.



శ్రీ ఇది భవిష్యవాణి కాదు.
ఆ రామరాజ్యస్థాపన ప్రస్తుతం జరుగుతోంది.
మీరు దానిని గుర్తించగలగాలి.

ప్రపంచ యుద్ధాలు రెండింటిని చూసిన పెద్దవాళ్ళు మనలో చాలా మంది ఉన్నారు. ఆ యుద్ధాల వలన మీ జీవితాలలో ఏ మార్పులు వచ్చాయి అని వాళ్ళని అడిగితే,

"ఆ యుద్ధాలు వలన మా జీవితాల్లో ఎటువంటి మార్పూ రాలేదు" అని వాళ్ళు చెబుతారు.

***ఎందుచేత అంటే,***

ఆ యుద్ధాలలో వాళ్ళు పాలుపంచుకోలేదు కనుక.

శ్రీ రామరాజ్య స్థాపనలాంటి
అద్భుతమైన విశేష పరిస్థితులు ఏర్పడుతూ ఉన్నా,

-- అందులో మనం పాలుపంచుకోవటం లేదు కనుక,
అలాంటి విశేష పరిస్థితులు ఏర్పడుతున్నాయి అని
ఎవరైనా చెప్పినా మనకు నమ్మకం ఏర్పడదు.

ఆ విశేష పరిస్థితులు గురించి మనం చర్చించుకుంటూ,
సప్త ఋషి ఆశ్రమం యొక్క కార్యప్రణాళికను నిర్ణయించుకుంటూ,
ఆ ప్రణాళికను ఎంత తొందరగా మనం ప్రపంచానికి చెప్పగలుగుతాం అనేది మనం చర్చించుకొంటున్నాం.

ఆ ప్రణాళికను ప్రజలు పాటిస్తారా, పాటించరా,
అది మనకు అనవసరం.

-- కానీ కమ్యూనికేషన్స్ ఇంత బాగా విస్తృతంగా ఉన్న ఈ పరిస్థితుల్లో
"ఇది నేను చెబుతున్నాను" అనే మాట అందరికీ అందజేసే బాధ్యత
మన మీద ఉంది.

వాతావరణాన్ని మార్చటానికి
రెండు విశేష ఉద్దేశ్యాలతో అవతారం వస్తుంది.

① దుష్ట శిక్షణ

② శిష్ట రక్షణ

ముందు దుష్టులను ఏరివేస్తాడు.
తరువాత శిష్టులను రక్షిస్తాడు.

ఈ దుష్టశిక్షణ కార్యక్రమం
పూర్తయిపోయింది.

పురాతనకాలంలో అశ్వమేధ యజ్ఞాలు ఎప్పుడు జరిగాయి అని గమనిస్తే,
ఒక విచిత్రమైన తథ్యం మనకు కనిపిస్తుంది.

**అది ఏమిటి అంటే,**

అసుర సంహారం జరిగిపోయిన తరవాత,
పనికిరాని పరిస్థితులు, అసురీ శక్తులు వాటి వీర విహారాన్ని ఆపివేసిన తరవాత,
వాటిని తుదముట్టించిన తరవాత అశ్వమేధ యజ్ఞాలు జరిగాయి.



రావణ సంహారం తరువాత
రాముడి అశ్వమేధ యజ్ఞం జరిగింది.

మహాభారత యుద్ధం జరిగిన చాలా కాలానికి
అర్జునుడి వారసుడు బభ్రువాహనుడు అశ్వమేధ యజ్ఞం చేశాడు.

అందుచేత మనకు ఏ మాత్రం తెలివి తేటలు ఉన్నా,
2001 డిశంబరులో తిరుపతిలో అశ్వమేధ యజ్ఞం జరగటం వలన
ఏ కల్కి అవతారం కోసం మనం ఎదురు చూస్తున్నామో,
అది జరిగిపోయింది ఏమోనన్న అనుమానం మనకు రావాలి.

-- మీరు గమనించాల్సిన విషయం ఇది.

* అశ్వమేధ యజ్ఞం జరిగిపోయింది అంటే,
ఏ అవతారం కోసం మీరు అందరూ ఎదురు చూస్తున్నారో,
ఆ అవతారం తన "దుష్టశిక్షణ" అనే పనిని ముగించుకుంది.

కలియుగాన్ని అంతం చేసి,
రామరాజ్య స్థాపన చేస్తాడని
ఏ అవతారమూర్తి కొరకు మనం ఎదురు చూస్తున్నామో,

ఆ అవతారము తన ప్రణాళికతో
సగం కార్యక్రమం పూర్తి చేసుకుని,

సశరీరముగా భౌతికంగా ఉన్నది.

ఇది అర్థం చేసుకోండి.

☝ మీరు మీ తెలివితేటలను ఎంత ఉపయోగించుకున్నా,

ఆ అవతారమూర్తిని మీరు గుర్తించలేరు.

-- దానికి మీరు ప్రయత్నం చేయవద్దు.

**ఎందుకంటే,**

ప్రశ్నార్థకంతో ఆ అవతారాన్ని మనం గుర్తించలేము.
అందుకనే ఆ అవతారాన్ని గుర్తించటానికి ప్రయత్నించకండి.

☝ ఒకవేళ మీరు గుర్తించాము అనుకుంటే,

అది మీ భ్రమ.

ఋషి చేతనత్వమే అవతారాన్ని గుర్తించటానికి కొన్ని సార్లు పొరపాటు పడుతుంది. మీరే గుర్తించగలిగితే, ఇంక ఋషులు ఆ సాధనలు, తపస్సులు చేయటం ఎందుకు?

అందుచేత మనల్ని మనం అంత గొప్పవాళ్ళుగా భావించుకోవద్దు.

ప్రస్తుతం అవతారమూర్తి తన కార్యక్రమంలో సగభాగాన్ని పూర్తిచేసి సశరీరంగా ఉంది. అది నిజం.

☝ అవతారమూర్తి సశరీరంగా ఉన్నా సరే
మనం అవతారమూర్తిని గుర్తించలేం.

✳ రావణ సంహారం తరవాత రాముడు అవతారమూర్తి అని
ఎంత మందికి తెలిసింది?

వ్యాసుడు లాంటి వాళ్ళు బ్రతికి ఉండగా,
మహాభారతంలో కృష్ణుడు అవతారమూర్తి అని ఎంత మందికి తెలిసింది?



✳ మనం మన కుటుంబాలనే సవ్యంగా నడిపించలేం.
ఇంక అవతారమూర్తిని ఎలా గుర్తించగలం?

**మరి ఆయనను గురించి తెలుసుకునే విధానమే లేదా అంటే,**

ఉంది.
అంతఃప్రేరణతో తెలుస్తుంది.

ధ్యానస్థితిలో గంటలు తరబడి ఉండే వాళ్ళకు మాత్రమే
ఆ అవగాహన వస్తుంది.

అవతారమూర్తిని గుర్తించటానికి, మనకి అవగాహన అవటానికి మన ఋషి పరంపర కొన్ని సంకేతాలు ఇచ్చింది.

ఆకాశంలో
రెక్కలు ఉన్న తెల్ల గుఱ్ఱం మీద
చేతిలో కత్తిపట్టుకుని ఉంటాడు.

❀ అవి ఎవరి దగ్గర వుంటాయో, అతనే అవతారమూర్తి.

-- ఈ లక్షణాలు ఉన్న వ్యక్తి కల్కి అవతారమైనా అయివుంటాడు.
లేదా కల్కి బ్యానర్‌లో పని చేసేవాడైనా అయివుంటాడు.

మరి ఈ సంకేతాలు ఎలా గుర్తిస్తాము?

అందుకే నేను చెప్పేది,
అవతారం వుంది కానీ, దానిని మనం గుర్తించలేము అని.

**మరి ఏం చేయాలి?**

రాముడితో కలవక ముందు రాముడి కార్యక్రమాలు చేసిన వాళ్ళు ఏ విధంగా వాళ్ళను వాళ్ళు మలచుకున్నారో, మిమ్మల్ని మీరు అలా మలచుకుంటే,

మీరు అవతారాన్ని గుర్తించగలరు.

మిమ్మల్ని మీరు ఆ విధంగా మలుచుకోవటానికి
మీరు గమనించాల్సిన విషయం ఏమిటంటే,

***దుష్టశిక్షణ తరువాత అవతారము యొక్క రెండవ ఉద్దేశ్యం ఏమిటంటే,***

శిష్ట రక్షణ.

అంటే, సాధువులకు కావలసిన వాతావరణాన్ని ఏర్పరచడం.

శ్రీ కానీ ఆ వాతావరణం సాధువులకి ఏర్పడుతుంది తప్ప అందరికీ ఏర్పడదు.

మీరు కూడ సాధువులుగా మారితే,
ఆ వాతావరణంలో, ఆ సమాజంలో ఉంటారు.

కానీ మనం ఎవరమూ
సాధువులం కాలేకపోతున్నాం.

**కారణం ఏమిటంటే,**

ఏ గురువు దగ్గరకి వెళ్ళినా
మనం కోరికలతోనే వెళ్తున్నాం.



ఋషులు ఎప్పుడైనా వరాలు అడగడం మీరు విన్నారా?

రాక్షసులు అడిగారు.

* దేవుడిని వరాలు అడిగిన వాళ్ళందరూ అధోగతి పాలయ్యారు.

-- ఇదే మనం చేస్తున్న తప్పు.

కోరికలు కోరితే మీరు అసురులే.

* ముందు కోరికలు తీర్చమని అడిగి,
అ తరవాత భగవంతుడి గురించి ఆలోచిస్తాను అనేవాడు సాధువు కాదు.

తమ తపస్సంతా ధారపోసి,
మీ కోరికలు తీర్చటానికే గురు పరంపర వచ్చిందనా మీ ఉద్దేశ్యం?

కానీ మీరు కోరికలు కోరటం తప్పు అనటం లేదు.

శ్రీ గురువులు మీరు కోరినవి ఇస్తున్నారు అంటే,
మీ నుండి ఏదో ఆశిస్తున్నారేమో ఆలోచించండి.

* ఒక అద్భుతమైనటువంటి సమాజంలో
మిమ్మల్ని సభ్యుల్ని చేయటానికి
మీలో 3 శక్తుల్ని మేల్కొలపాలి అని గురువు కోరుకొంటున్నాడు.
అవి ఏమిటంటే,

① సృజనాత్మకత - గురుర్బ్రహ్మ
② సద్వినియోగము - గురుర్విష్ణుః
③ నిస్వార్థత - గురుర్దేవో మహేశ్వరః

❋ ఎంతగా చెప్పినా మనుష్యుల్లో
పై మూడు శక్తులూ మేల్కొనక పోవడంతో

మూడు విచిత్రమైన రోగాల్ని గురువులు
మానవజాతిలో ప్రవేశ పెట్టారు.

ఆ మూడు రోగాలు ఏమిటంటే,

① కేన్సర్
② డయాబెటిస్
③ హార్ట్ ఎటాక్

❋ ఈ రోగాలు రాకుండానే
3 పనులు చేయడం ద్వారా ఆ విశేష శక్తుల్ని
మీలో మేల్కొల్పవచ్చును. అవి ఏమిటంటే,

① సమయదానము
② అంశదానము
③ ప్రతిభాదానము

పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య పెట్టిన పేర్లు ఇవి.



❋ ఇచ్చిన తరవాత "ఇది ఇచ్చాను" అని చెప్పుకోకుండా ఉంటే,
అది దానము.

-- అందుచేత దానము అంటే,
దాని మీద మీకు హక్కు ఉండకూడదు.

అప్పుడే అది ఉపయోగపడుతుంది.

కానీ దానము ఎక్కడ ఉపయోగపడుతుందో చూసుకొని
అక్కడ దానిని నాటుకోవాలి.

## ① సృజనాత్మకత - సమయదానము - కేన్సర్

గురువు మీలో సృజనాత్మక శక్తిని
మేల్కొలపాలని కోరుకుంటున్నాడు.

❋ సృజనాత్మకశక్తి ఉంటే
మట్టిని ముట్టుకున్నా బంగారం అవుతుంది.

-- అది లేకపోతే బంగారాన్ని ముట్టుకున్నా మట్టి అవుతుంది.

-- మానసికంగా ఐశ్వర్యవంతులు అయినవాళ్ళు
వాళ్ళు ఎప్పటికీ ఐశ్వర్యవంతులుగానే ఉంటారు.

-- గురువులే కాదు, గురుచేతనత్వం ఉన్న వ్యక్తులు కూడా ఎప్పుడూ ఐశ్వర్యం
తోనే తులతూగుతూ వుంటారు.

-- గురువుల సమాధులు కూడా
ఐశ్వర్యంతో తులతూగుతూ ఉంటాయి.

అందరూ వాళ్ళకు కావలసిన వాటి కోసం గురువునో, ప్రభుత్వాన్నో ఎవరో ఒకర్ని అడుక్కోవటం తప్ప,

వాళ్ళలోని సృజనాత్మక శక్తిని ఎంత చెప్పినా వెలికితీయటం లేదని, గురువులు క్యాన్సర్ అనే విచిత్రమైన రోగాన్ని మానవ జాతిలో ప్రవేశపెట్టారు.

* అడుక్కొని తినడం (ఉద్యోగం చేయడం) మానేస్తే క్యాన్సర్ పోతుంది.
* క్యాన్సర్ అంటే పనికిరాని కణాలను పెంచుకోవడం.

క్యాన్సర్ పెరగటానికి కారణం
నేడు మనం నేర్చుకుంటోన్న విద్య.

- మనకు ఎవరూ ఉద్యోగం ఇవ్వకపోతే మనం చదువుకున్న చదువులు ఎందుకూ పనికిరావు.
- -- చివరికి ఆ చదువు మన మెదడులో క్యాన్సర్‌గా మారుతోంది.

* కాలాన్ని సద్వినియోగపర్చుకోవడం కంటే పెద్ద సృజనాత్మకత ఎక్కడా ఉండదు.

ఎంత గొప్పవాడైనా వాడు సకాలంలో ఏదైనా చేస్తేనే అది ఉపయోగ పడుతుంది.

సకాలంలో మీరు ఆ పని చేయలేకపోతే,
తరువాత దానిని ఎప్పుడు చేసినా, అది ఇంక వృథాయే అవుతుంది.



ఇప్పుడు అవతారమూర్తి స్వయంగా భూమి మీద ఉన్నప్పుడు
మీరు కాలాన్ని సద్వినియోగం చేయకపోతే
మీలో కేన్సర్ ప్రబలుతుంది.

- అందుచేత కాలాన్ని సద్వినియోగం చేయండి.
- -- ఏ పని చేసినా, దానిని సకాలంలో చేయండి.

## ② సద్వినియోగము - పరిపాలనాశక్తి
## అంశదానము - డయాబెటిస్

పరిపాలనా శక్తి అంటే పాలించే శక్తి.
వనరులను సద్వినియోగం చేసే శక్తి.

మానవజాతిని గురుచేతనత్వం వైపు తీసుకెళ్ళటానికి
గురువులు కనిపెట్టిన రెండవ రోగం
డయాబెటిస్.

* డయాబెటిస్ అంటే,
మన శరీరంలో శక్తిగా మారాల్సిన షుగర్ శక్తిగా మారదు.

***ఎందుచేత అంటే,***

మీరు శక్తిని దురుపయోగం చేస్తున్నారు.

* ప్రాణానికి, ధనానికి చాలా దగ్గర సంబంధం ఉంది.

✳ అందుచేత శక్తిని సద్వినియోగం చేయాలి అంటే,

ధనాన్ని సద్వినియోగం చేయాలి.

✳ మీకు వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని దానము చేస్తే, దానిని "అంశదానము" అంటారు.

> ☝ అంశదానం రూపంలో ఏదైనా మంచి కార్యక్రమాల్లో మీ ధనాన్ని సద్వినియోగం చేస్తే,
>
> ఈ డయాబెటిస్ ఉండదు.

**③ నిస్వార్థత - ప్రతిభాదానము - హార్ట్ ఎటాక్**

☝ ప్రతిభను వ్యాపారంగా మార్చుకున్న వారికే ఆ శక్తి హార్ట్ ఎటాక్‌గా మారుతోంది అనేది గుర్తించండి.

✳ మీ ప్రతిభను మంచి కార్యాలకు వినియోగిస్తే, దానిని "ప్రతిభాదానము" అంటారు.

> ప్రతిభాదానము
> "హార్ట్ ఎటాక్" నుండి కాపాడుతుంది.

ఈ విధంగా మీరు సమయదానము, అంశదానము, ప్రతిభా దానములను ఏదైనా మంచి కార్యక్రమాలకు వినియోగించండి.

దీని వలన మీకు అతి త్వరలో ఒక రహస్యం బోధపడుతుంది.



☝ మీలో ఈ మూడు రోగాలు లేకపోవడం వలన సశరీరంగా ఉన్న ఆ కల్కి అవతారాన్ని మీరు గుర్తించగలుగుతారు.

కానీ, ఈ గురుపరంపర కార్యక్రమాలకు సహాయపడటంలో మనం గుర్తుంచుకోవలసిన వాటిలో మొదటిది,

గురువులు మీ సేవకులు కారు.

మీ కోరికలు తీర్చటానికి వాళ్ళు రాలేదు.

గురువు దగ్గరకు "ఏ విద్య నేర్చుకోవటానికి మనం వెళ్తున్నాం?" అనేది అవగాహన చేసుకోండి.

ప్రస్తుతం మనం గురువుల దగ్గరకు అడుక్కొని తినటానికి వెళ్తున్నాం.

ఇంక గురువు దగ్గర ఏం నేర్చుకుంటాం?

✳ మీ కోరిక తీరితే చేస్తాను అంటారు. కానీ చేయలేరు.

***ఎందుకంటే,***

కోరికల పరంపర ఎప్పటికీ అంతం కాదు.

☝ అందుచేత ఇంక మీ కోరికల్ని ప్రక్కన పెట్టి ప్రతిరోజూ 4 గంటల కాలాన్ని మీరు గురువుల ప్రణాళికలకు ఖర్చుపెట్టాలి.

-- ఆ టైమ్‌ని ఇంక మీ స్వార్థం కోసం, మీ పనుల కోసం వాడకూడదు.

దీనిని ఒక డైరీగా వ్రాసుకోండి.

* రోజుకు నాలుగు గంటల పాటు లాభాపేక్ష, వ్యక్తిగత చింతన మానేసి కేవలం ఈ టైమ్‌ని నేను గురువుల పనికి మాత్రమే ఉపయోగించాను అనే ఆనందం మీలో రావాలి.

మీ గురువు ఎవరైనా ఫరవాలేదు.

అది కాదు ముఖ్యం.

-- మీకు మీ వ్యక్తిగతమైన స్వార్థ చింతన లేకుండా, ఆ గురువు పని చేయటానికి ఏదైనా ఒక అవగాహన ఉందా అన్నది ముఖ్యం.

మీకు అవగాహన కాకపోతే, నన్ను అడగండి.
మీరు ఏ గురువు శిష్యులైనా ఫరవాలేదు.
అందరం కలిసి పనిచేద్దాం.

మిలట్రీలో చాలా రకాలైన ట్రూప్స్ ఉంటాయి.
కానీ వారు చేసే యుద్ధం మాత్రం ఒక్కటే.

కల్కి అవతారం ఒకే లక్ష్యం కోసం వస్తుందికానీ,
వేరు వేరు కల్కి అవతారాలకి (గురువులకి)
వేరు వేరు లక్ష్యాలు ఉండవు అని మనకు అర్థం కావాలి.

అందుచేత మనం ఏ గురువుకి శిష్యులమైనా,
వేరే గురువు శిష్యులుగా శిష్యరికం మార్చుకోవద్దు.

దాని వలన మీరు ఇంకా భ్రష్టులౌతారు.



ఎవరు ఈ ఆశ్రమానికి వచ్చినా,
మీ గురు పరంపర యొక్క మొత్తం చిహ్నాలతో రండి.

**ఎందుకంటే,**

ఆ చిహ్నాలలోనే మనం ఏం చేయాలో తెలుస్తుంది.
మనం వేసుకునే దుస్తులే మనం చేయాల్సిన పని చెబుతాయి.

* మీరు చేసే ఆ పనులు మిగతా వాళ్ళ పనులతో క్లాష్ కావు.
వస్తే అది అవతారం కాదు.

-- ఒకవేళ వచ్చింది అంటే,
అది మీ అహంకారాలు, అవగాహనా లోపం వల్ల మాత్రమే.

రోజుకి 4 గంటల పాటు మీ స్వార్థ చింతన వీడి,

మీ గురువు పని చేయాలి అనే సంకల్పం వుండే సమూహాన్ని తయారు చేయాలని నేను కోరుకుంటున్నాను.

మీ గురువు ఏమనుకుంటున్నాడో దానిని అర్థం చేసుకుని,
దానికి తగినట్లు పనిచేయాలి.
అది కూడా స్వార్థ చింతన లేకుండా చేయాలి.

హనుమంతుడు రాముడి కోసం ఎలా పనిచేశాడో,
కృష్ణుడి కోసం ఆయన తరపున వాళ్ళు ఎలా పనిచేసారో,
అలాంటి పని చేసే వాళ్ళు కావాలి.

మీ పనుల కోసం కాదు.

మీ ఆచరణలో అలాంటి పట్టుదల లేకపోతే,
ఈ సప్తఋషి ఆశ్రమం మీకు ఉపయోగపడదు.

రెండవది,

> మీ విశేషమైన ప్రతిభ గురువుకి దత్తం కావాలి.
> కుటుంబానికి కాదు.

ఎందుకంటే,

❋ కుటుంబాలు అనేవి
కేవలం ఋణానుబంధాలతో ఏర్పడినవి మాత్రమే.

అది తీరగానే
ఆ కుటుంబంలో నువ్వు వుండలేవు.

-- అయినా వాళ్ళ గొడవే మీకు ఎక్కువై పోయింది.

❂ కానీ, జన్మజన్మల నుండి మీతోపాటు వుండి,
రాబోయే జన్మలలో కూడా మనకు తెలిసినా, తెలియకపోయినా
మనతో పాటు వుండే గురువుకి
మన ప్రతిభను ఇవ్వలేకపోతున్నాము.

"మరైతే నా దగ్గర ఏ ప్రతిభ వుంది మాస్టారూ?" అని అడుగుతారు.

మనలో కచ్చితంగా ఏదో ఒక ప్రతిభ ఉండే ఉంటుంది.
ఆ ప్రతిభను మీరు పట్టుకోండి.

మొదటిది - కాలము
రెండవది - ప్రతిభ
మూడవది - వనరులు



శ్రీ మీ దగ్గర ఉన్న వనరులు పరిపూర్ణంగా గురువుకి ఇచ్చుకోండి.

ఆ దమ్ము తెచ్చుకోండి.

❂ మీది అనుకునేది ఏదీ మీది కాదు.
ఏ విధమైన ధనమూ మనది కాదు.

శ్రీ మీది అనుకునే ఆ భ్రమ నుండి బయటపడి
మన దగ్గర ఉన్న మొత్తం వనరులను
గురువుకి ఇచ్చేయగలిగితే, అదొక స్థాయి.

> లేకపోతే ఎంత ఎక్కువ ఇవ్వగలరో
> అంత ఎక్కువ ఇవ్వటానికి ప్రయత్నం చేయండి.

☹ మీ పిల్లవాడిని ఎల్‌కేజీలో చేర్చటానికి
ఇరవైవేలు డొనేషన్ ఇవ్వగలరు.
నెలకు మూడువేలు ఫీజు ఇవ్వగలరు.

-- కానీ, గురువుకి మాత్రం ఐదు రూపాయలు ఇస్తారు.

😐 గురువుకి మీరు ఏమీ ఇవ్వరు!
కానీ గురువు దగ్గర నుండి లాక్కోవాలి!

ఎలా సంభవం?

గురువుల దగ్గర నుండి లాక్కోవచ్చు. కానీ, ఈ మూడు పనులు మీరు గురువుకి పరిపూర్ణంగా సమర్పించుకోవాలి.

ఈ మూడింటిని ఎలా సమర్పించుకున్నారు అన్నది మీరు ఒక డైరీగా వ్రాసుకోండి.

✧ మీ ప్రతిభను ఎలా ఖర్చుపెట్టారు?

-- మీ కాలాన్ని ఏ పని చేసి ఉపయోగించారు?

-- మీ వనరులలో ఎంత ఆ రోజు గురువుకి సమర్పించుకున్నారు?

ఈ విధంగా మీ జీవితాలను మార్చుకోగలిగితే,
రాబోయే రోజులలో ఒక అద్భుతమైన సమాజాన్ని మనం చూడగలము.

***ముందస్తు సూచన ఏమిటంటే,***

❂ రాబోయే ఐదారు సంవత్సరాలలో
ఆ సమాజం ఏర్పడుతుంది.

-- ఇప్పటికే ఆ సమాజం చాలా చోట్ల కార్యరూపం దాలుస్తున్నది.

శ్రీ ఆ సమాజము ధనాన్ని ఉపయోగించుకోవడం లేదు,
శక్తిని వినిమయ ముద్రగా వినియోగించుకుంటోంది.

అందుకే మీ శక్తిని మూడు రకాలుగా ఇవ్వమంటున్నాను.

ఇవి ఇవ్వడం కనుక మీరు నేర్చుకుంటే,
మీరు ఆ సమాజంలో చేరతారు.

❂ ఈ సమాజము ప్రపంచంలో వేరుగా గుర్తింపబడి,

-- దీనిలో జీవిస్తున్న వ్యక్తులను ఒక అద్భుతమైన పిచ్చివాళ్ళలాగా
ప్రపంచం చూస్తుంది.



☺ వీళ్ళు మంచివాళ్ళే.
కానీ, ఏదో గురువు అంటారు, సమర్పణ అంటారు.

-- మనుష్యులు బాగానే వున్నారు.
చాలా ఆరోగ్యంగా వున్నారు.

-- వీళ్ళు అమరులట అనే టాక్ వస్తుంది.

ఇప్పుడు ఈ ఆశ్రమాన్ని చూడటానికి వస్తున్నట్లే,
మీరు ఆ సమాజాన్ని చూడటానికి వెళతారేమో!

❂ కానీ ఆ సమాజంలో మీరు భాగస్వామ్యులు కావాలంటే మాత్రం
ఈ మూడు పనుల్ని మీ గురువుల కోసం చేయండి.

శ్రీ ఆ సమాజం ఇప్పటికే ఏర్పడివుంది.
మీరు అందులోకి వెళతారా,
వెళ్లరా అనేదే ప్రశ్న.

ఆ సమాజం కొరకు మీరేమీ చేయక్కర్లేదు.

***దానికి ఒకే ఒక కండిషన్ వుంది,***

'నేను' అనేది ఉండకూడదు.
కోరికల పరంపర ఉండకూడదు.

***అందుకే మీకు అందరికీ నేను చెప్పదలుచుకున్నది ఏమిటంటే,***

మీ గురువుకి మీరు సేవ చేయాలి తప్ప,
గురువు చేత సేవ చేయించుకోకండి.

అదీ మనం చేసే పెద్ద తప్పు.

గురువు యొక్క ప్రణాళిక మీరు అర్థం చేసుకోండి.

- రాబోయే 8 సంవత్సరాలలో ప్రపంచంలో ఏర్పడబోయే ఆ నూతన సమాజంలో మీరు సభ్యులు కాదలచుకుంటే,
- -- ఇప్పటి నుండి మీరు సిద్ధంగా వుంటే,

ఆ సమాజం పెట్టే పరీక్షలకు
మీరు నిలబడగలరు.

దానికి అనుగుణ్యంగా ఇక్కడ సప్త ఋషి ఆశ్రమంలో జరిగే కార్యక్రమాలలో మిమ్మల్ని పాలుపంచుకోమంటున్నాను.

ఎంత ఎక్కువ మంది పాలుపంచుకుంటే అంత మంచిది.

ప్రొద్దున్న గంటన్నర, మధ్యాహ్నం గంటన్నర, సాయంత్రం గంటన్నర ఇక్కడ జరిగే కార్యక్రమాలలో మీరు పాలుపంచుకోండి.

ఆ సమయాలలో ఒక అరగంట సంధ్యావందనం, ఒక అరగంట లలితా సహస్ర పారాయణం, ఒక అరగంట మంత్రజపం, ధ్యానం ఉంటాయి.

ఇవి కాక, ప్రొద్దున్న 8 నుండి 10 గంటల వరకు,
మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు,
సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు

పంచకోశ సాధన, షట్చక్ర జాగరణ, త్రిగ్రంథి బేధన మీద నిరంతరం మూడు రోజుల క్లాసులుగా జరుగుతాయి.



వీటి కోసం మీరు 52 సార్లు రావలసి వస్తుంది.

అంటే మొత్తం 156 రోజులు తరగతులలో పాల్గొనాలి.

ప్రతి మూడు రోజులకి కేవలం రెండే రెండు సాధనలు మీకు చెప్పబడతాయి. అవి సాధన చేసి, ఇంటికెళ్ళి అభ్యాసం చేయండి.

అందులో మీరు పూర్తిగా సాధనత్వం సంపాదించిన తరవాతనే తరవాత జరిగే మూడు రోజులకు రండి.

అప్పుడు జరిగే పరీక్షలో పాసయితేనే తరవాత సాధనలో పాల్గొంటారు. లేకపోతే తిరిగి అదే సాధనలు చేయవలసి ఉంటుంది.

సాధనలు ఎన్ని సార్లు చేస్తే అంత మంచిది.

ఈ సాధనల కోసం వచ్చే వ్యక్తులకు మొత్తం సిలబస్ నేర్పబడుతుంది.

ఇది కాకుండా ఈ ఆశ్రమంలో స్పెషాలిటీ "శిరిడీ సాయి".

శిరిడీ సాయి చరిత్ర పారాయణ అఖండంగా జరగాలి.

అది నిరంతరం జరిగేటట్లు చూడండి.

అంతే కాకుండా నేటి పరిస్థితులకు అనుగుణ్యంగా ఒక విశేషమైన మంత్రాన్ని జపించండి. అది,

ఓం సాయి వేంకటేశ శ్రీరాం ఓం

ఈ మంత్రం నిరంతరం ఆవు నేతి సమ్ముఖంలో
అఖండ జపంగా జరగాలి.

దీనికి కావలసిన ప్రణాళికలు వేసుకోండి.

స్వస్తి.

# గురు పరంపరే కల్కి అవతారము

7.3.2001 రాత్రి 11.00 నుండి 12.00 గంటల వరకు
సప్త ఋషి ఆశ్రమం, గుంటూరులో
డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి

---

నేటి సమాజంలో ఉన్న అనేక పరిస్థితుల్ని మనస్సులో ఉంచుకొని, కొన్ని విషయాలు మనం సుస్పష్టముగా అర్థం చేసుకుంటే, రాబోయే రోజులలో చాలా అద్భుతమైనటువంటి కార్యక్రమాలు మన ద్వారా జరగవచ్చును.

ॐ అందుచేత ఇప్పుడు చెబుతోన్న మాటలను
మీ మనస్సులో ముద్రించుకోండి.

-- ఎన్‌గ్రేవ్ ఇట్ ఇన్ యువర్ బ్రెయిన్స్.
మీ బ్రెయిన్స్‌లో చెక్కుకోండి.

***నేను చెప్పబోతున్న మాటలు ఏమిటి అంటే,***

> ఏ అవతారము కోసము మానవజాతి
> ఎదురు చూచుచున్నదో,
> ఆ కల్కి అవతార ప్రాకాట్యము జరిగిపోయింది.

బుద్ధుడు తిరిగి మళ్ళా మైత్రేయునిగా పుడతాడనీ,
క్రైస్ట్ మళ్ళా తిరిగి వస్తాడని,



ఇలాగ బుద్ధుడి యొక్క పునరాగమనము, లేకపోతే క్రైస్ట్ యొక్క పునరాగమనముల గురించి మనం వింటోన్న, వినినటువంటి మాటలు, ఇది కాకుండా అసలు జగద్గురువు స్వయముగా ఒక ప్రతిజ్ఞ చేసి ఉన్నాడు.

యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం (భ.గీ. 4-7)

ఎప్పుడెప్పుడు ధర్మము క్షీణించి, అధర్మము వృద్ధియగుచుండునో, అప్పుడప్పుడు నన్ను నేనే సృష్టించుకొనుచుందును (నేను అవతరించుచుందును).

పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే (భ.గీ. 4-8)

సాధు, సజ్జనులను సంరక్షించుట కొఱకును, దుర్మార్గులను వినాశమొనర్చుట కొఱకును, ధర్మమును లెస్సగ స్థాపించుట కొఱకును నేను ప్రతియుగము నందును అవతరించుచుందును.

ఇది ఆ రీయప్పీరియన్స్ (పునరాగమనం) గురించే చెబుతుంది.

> "మళ్ళీ మళ్ళీ నేను వస్తాను!
> ఒకసారి కాదు, అనేకసార్లు."

ॐ ఇదీ మీరు మనస్సులో ముద్రించుకోవలసినటువంటి విషయం.

అందుచేత, అది ఏదో ఒక అద్భుతము,
క్రైస్టే మళ్ళీ పుడతాడు, బుద్ధుడే మళ్ళీ పుడతాడు అని కాదు.
జగద్గురువే మళ్ళీ మళ్ళీ అనేక రూపాలలో పుడతాడు.
అదీ మీకు అర్థం అవవలసిన విషయం.

ఇక్కడ క్రైస్ట్ కాదు మళ్ళీ పుట్టటం,
బుద్ధుడు కాదు మళ్ళీ పుట్టటం,
కృష్ణుడు కాదు మళ్ళీ పుట్టటం.

జగద్గురు చేతనత్వం ఎప్పుడు, ఎప్పుడు,
ఎక్కడ, ఎక్కడ, ఏ యే అవసరం ఉంటుందో,
దాని కొరకు పుడతాడు.

❀ పాక్షికంగా పుట్టవచ్చు, పరిపూర్ణంగా పుట్టవచ్చు.

ఆవేశ అవతారాలు అంటాం.

***ఆవేశ అవతారాలు అంటే ఏమిటి?***

వాడిలో ఏం లేదు. ఒకానొక పరిస్థితులలో వాడికి వీరావేశం వచ్చేసి,
యుద్ధాల్లో, వాటిల్లో మనుష్యులు చాలా అద్భుతంగా ప్రవర్తిస్తూంటారు.

మామూలుగా అయితే వాడికి అంత గొప్పదనము ఉండదు.

❀ అలాగే పరిస్థితుల దృష్ట్యా, అవసరమైనప్పుడు
జగద్గురువు యొక్క "ఆవేశ అవతారాలు" కూడా ఉంటాయి.

-- అవి తాత్కాలికంగా ఉంటాయి.
ఆ ఆవేశం దిగిపోగానే మళ్ళీ మామూలు మనిషి అయిపోతారు.

ఇదీ మీరు అర్థం చేసుకోవలసినటువంటి విషయం.

***అందుచేత, క్రైస్ట్ పుట్టినా, బుద్ధుడు పుట్టినా, పుట్టేది ఏమిటి?***

గురు చేతనత్వము.



❀ మళ్ళీ మళ్ళీ గురుచేతనత్వము ఆకాశంలోంచి అవతరించి,
మళ్ళీ ఆకాశంలోకి వెళ్ళిపోతూవుంటుంది.

ఎక్కడ నుంచి వచ్చిందో,
మళ్ళీ అక్కడికే ఆ అవతరణ వెళ్ళిపోతూవుంటుంది.

***అవతరణ అంటే ఏంటి?***

పై నుంచి క్రిందకి దిగటం.

❀ ఆకాశతత్త్వములో సర్వవ్యాపి అయిన ఆ జగద్గురువు
ఎప్పుడూ ఉంటాడు.

24 గంటలు, 365 రోజులు, గంటకి 60 నిమిషాలు, ప్రతీ సెకండూ గురువు ఎప్పుడూ ఆ అనంత సూక్ష్మలోకాల్లో జీవించే ఉంటాడు.

అతని యొక్క భౌతిక ప్రాదుర్భావము
పరిస్థితుల్ని బట్టి జరుగుతూవుంటుంది.
❀ దానికి "గురుసత్తా" అని మనం పేరు పెట్టుకున్నాం.

ॐ ఆ గురుసత్తాకి మనం ఉపయోగపడాలి అంటే,
కొన్ని బాహ్య పరిస్థితులు, శరీరగత పరిస్థితులు అవగాహన చేసుకోవాలి.

❀ ఇవి అవగాహన చేసుకొని
దానికి తగినట్టు జీవించేటటువంటి విధానమే,

కల్కి అవతార చిత్రీకరణ,
పిక్చరైజేషన్ అఫ్ ద కల్కి అవతార.



కల్కి అవతార చిత్రీకరణ కనక మనం స్పష్టముగా అర్థము చేసుకుంటే,

***అందులో మనకి ఏం కనిపిస్తుంది?***

| |
|---|
| మేఘాలలో, ఆకాశంలో<br>ఒక తెల్లని గుర్రం మీద<br>కత్తి పట్టుకున్నటువంటి ఒక వీరుడు కనిపిస్తాడు. |

కల్కి అవతారం అంటే అదేగా మనకి కనిపించేది!

మానవ శరీరధారే.

10 తలలు, 15 తలలు అవీ ఏం లేవు.
రాముడికీ లేవు, కృష్ణుడికీ లేవు.

• దీనిని మనం అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తే,
కల్కి అవతార ప్రకటీకరణ జరిగిపోవటమే కాకుండా,

-- అది తన పని మొదలెట్టేసిందని కూడా మీకు అర్థమైపోతుంది.



***అందుచేత ఇక్కడ మనం అర్థం చేసుకోవలసింది ఏమిటంటే,***

• అవతారం కొరకు వేచివుండటం కాదు,

-- జరిగిపోయిన అవతారాన్ని మీరు గుర్తించగలగాలి.

భౌతిక జగత్తులో, భౌతిక శరీరధారి అయినటువంటి అవతారాన్ని గుర్తించగలిగితేనే కదా, మీరు ఆయనతో కలిసి దెబ్బలాడగలిగేది. కండిషన్ అది.

• అందుచేత కల్కి అవతారం కోసం వేచి ఉండటం కాదు,
కల్కి అవతారం జరిగిపోయిందేమో!

-- జరిగిపోతే దాన్ని గుర్తించగలమా?

ఈ గుర్తించటం అనేది క్రొత్త విధానం కాదు.
ఇదీ పాత విధానమే.

కృష్ణుడు పుట్టినప్పుడు "ఆ వయసులో ఉన్న బాలలు అందరినీ కూడా చంపేయండి!" అన్నాడు కంసుడు.

• ఇప్పుడూ మనం అదే పని చేస్తున్నామేమో
చాలా జాగ్రత్తగా ఆలోచించాలి.

-- చంపేయటం అంటే శారీరకంగా చంపక్కర్లేదు.

| |
|---|
| • పుట్టిన పిల్లల్ని వాళ్ళు ఎదగవలసిన దారిలో ఎదగనివ్వకుండా,<br>వాళ్ళకి పనికిరాని చదువులు చదివిస్తూ,<br>దానికి వేలకి వేలు పోసి శిక్షణ ఇప్పించటం అనేది పరమ దౌర్భాగ్యం.<br>అది వాళ్ళని చంపేయడమే<br>అని గుర్తించగలగాలి ముందు మనం. |

❋ శారీరకంగా మీరు చంపేయక్కర్లేదు.
వాళ్ళని పనికిరాకుండా తయారుచేస్తున్నారు.

*మరి పనికొచ్చే విద్య ఏమిటి?*

అది ఇంకా మనకి తెలీదు.
అది అవతారమూర్తి చెప్పాలి.

అవతారమూర్తిని మనం గుర్తిస్తే, ఆయన చెప్పిన విషయాలు మనకి అర్థమైతే, అప్పుడు దానికి తగిన ఆచరణ మనం చేయగలుగుతాం.

అవతారమూర్తిని గుర్తించటానికి
ఉదాహరణలు కావలసినన్ని ఉన్నాయి.

❋ జగద్గురువు యొక్క అవతారం ఎప్పుడెప్పుడు వచ్చినా,
ఆ జగద్గురువు చెప్పే విధానాలలో కొన్ని కామన్ థింగ్స్ ఉంటాయి.

ఉదాహరణకి మహానుభావుల్ని పోల్చి కనుక మనం చూస్తూవుంటే,
క్రీస్తు - కృష్ణుడి యొక్క జననంలో చాలా సామ్యం కనిపిస్తుంది.

కృష్ణుడు జైల్లో పుట్టాడు.
క్రైస్ట్ గొర్రెల పాకలో పుట్టాడు.
కదా! ఎవరూ లేనిచోట.

*క్రైస్ట్ జననానికి సంఘటన ఏమిటంటే,*

బిడ్డ పుట్టబోతున్నాడని పేరు నమోదు చేసుకోవటానికి ఎలక్షన్ దాంట్లో లాగ వాళ్ళు వెళుతున్నారు. అప్పుడా రూల్స్ ఉండేవి.

ఈవిడ గర్భవతి. కానీ ఆ టైమ్‌కి నమోదు చేసుకోవాల్సిందే కనుక, ఎవరి ఊర్లోకి వాళ్ళు వెళ్ళిపోయి నమోదు చేసుకోవాలి. వెళ్తున్నారు.



అందరూ నమోదు చేసుకోవడానికి వస్తారు కదా! రష్‌గా ఉంది. ఏ ధర్మశాలలో అయినా ఉందాము అంటే అవన్నీ క్రిక్కిరిసిపోయి ఉన్నాయి. అందుచేత గొర్రెలపాకలో ఉన్నారు.

క్రైస్టు అంతే. మన కృష్ణుడు ఎలాగైతే జైల్లో పుట్టాడో, ఎవరికీ అక్కర్లేని స్థలంకదా! జైలులో ఉండటానికి ఎవడూ ఇష్టపడడు. అక్కడ పుట్టాడు.

ఇద్దరూ అలాగే పుట్టారు.

*పుట్టగానే జరిగింది ఏమిటి?*

"చిన్న వయసులో ఉన్న పిల్లలు ఎవరైనా
ఉంటే వాళ్ళని చంపేయండి."

క్రైస్ట్ కోసమూ చంపబడ్డారు పిల్లలు.
కృష్ణుడి కోసము రాజాజ్ఞ ద్వారా చంపబడ్డారు.

*రాజ ఆజ్ఞ అంటే ఏమిటి?*

విద్యా విధానము.

ఉదాహరణలో మనం అక్కడ అర్థం చేసుకోవలసింది అది.
ఈ కథలన్నీ మనకి సింబాలిక్‌గా చెప్పబడతాయి.

*సింబాలిక్‌గా ఎందుకు చెప్పబడతాయి అంటే,*

అలా చెప్తేనే ఆ కథలు గుర్తుంటాయి మనకి. మమూలుగా కరెక్టయిన విద్య అభ్యసింపబడలేదు అని మనం చెప్పామనుకోండి కథల్లో. గుర్తుండదు.

కానీ ఇంత పరమ కిరాతకంగా ఈ సంఘటన చెబితే గుర్తుంటుంది.

కల్కి అవతారం గురించి కూడా ఇలాగే సింబాలిక్‌గా చెప్పారు.

**కల్కి అవతారం ఎక్కడ ఉంటుంది?**

❃ ఆకాశతత్త్వములో, ఆకాశంలో గుర్రం ఉంటుంది.
నేల మీద నడవదది.

-- కల్కి అవతారము మేఘాలలో ఉంటుంది.

శ్రీ అదే నేను నిరంతరం
"సమర్థ సద్గురు స్పర్శ ధ్యానవిధానం" గురించి చెప్పేది.

-- మీరు దానిని "ఆత్మరాజ్యస్థాపన" ధ్యాన విధానముగా గుర్తించండి.

❃ స్వరాజ్యస్థాపన అన్నా,
రామరాజ్య స్థాపన అన్నా,

ఆకాశంలో చరించగల్గుట.

"అంటే నేను ఆకాశంలో ఎగిరిపోగలనా మాస్టారు?"

నువ్వు ఆకాశములోకి లీనమైపోవాలి అంటే, నువ్వు ఉండవు.
ఇంక నువ్వు ఆకాశంలో ఎగిరేదేమిటి?

శ్రీ ఆకాశంలో లీనమైపోగలిగే వ్యక్తులు
కల్కి అవతారానికి సహాయపడగలరు.

దానినే "సమర్థ సద్గురు స్వర్శ ధ్యానము" గా
నేను మీకు అందించాను.

చాలా అద్భుతమైనటువంటి ధ్యాన విధానమది.



ఎందుచేత? మరి మిగతా వాటితో పోల్చి చూస్తే ఏమిటి క్రొత్త?

మహేష్ యోగి యొక్క ధ్యాన విధానంలో అద్భుతాలు ఉన్నాయని సైంటిఫిక్‌గా ప్రూవ్ చేశారుకదా! ఇంక దాంట్లో డౌటే లేదు. 6,000 పేజీల సైంటిఫిక్ ప్రూఫ్ ఉంది. 3 గంటల రికార్డెడ్ క్యాసెట్ నా దగ్గర ఉంది. భావాతీత ధ్యానము.

✧ భావాతీత ధ్యానము కంటే ముందు రెండు విషయాలు కలిపాను నేను.

① ఒకటి, పతంజలి యోగసూత్రాలు కలిపాను.

② దాని తరువాత షట్ చక్రాలు కలిపాను.

దాని తరవాత భావాతీత ధ్యానము.
దాని తర్వాత లలితా సహస్రనామము.

శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరి
చిదగ్నికుండసంభూతా దేవకార్యసముద్యతా

ఉద్యతా అంటే తయారవటం. ఉద్యుక్తుడవటం.

సముద్యతా అంటే బాగుగా తయారవడం.

✧ ఇంక ఇంతకంటే గొప్ప ధ్యానం మీకు ఎక్కడ నుంచి వస్తుంది?

-- కానీ చేస్తే. చెబితే లాభం లేదు.

అందుచేత ఎక్కడ, ఎక్కడ ఏ విధానాలు మిమ్మల్ని
ఆ ఆకాశస్థితిలోకి తీసుకెళ్ళగలవో,

ఆ విధానాలు చెప్పే ప్రతీ చోటూ కూడా
కల్కి అవతారానికి ఉపయోగపడుతుంది.

ॐ అందుచేత మీరు కల్కి అవతారానికి ఉపయోగపడాలి అంటే,
ఆ ధ్యాన విధానంలో నిష్ణాతులు అవ్వాలి.

**ఆకాశం తరువాత ఏముందక్కడ కల్కి అవతారం దగ్గర?**

గుర్రం ఉంది.
తెల్లటి గుర్రం మీద ఎక్కి వస్తాడు.

ॐ గుర్రము అంటే మనస్సు.
లేకపోతే శక్తి.

మనస్సుని మన అవగాహన కోసం 3 భాగాలుగా చెప్పుకోవచ్చు.

① అసలు నియంత్రణ లేని మనస్సు

② పాక్షికంగా నియంత్రణ ఉన్న మనస్సు

③ పరిపూర్ణముగా నియంత్రణ ఉన్నటువంటి మనస్సు

**ప్రస్తుతం మనం ఉన్న స్థితి ఏమిటి అంటే,**

అనియంత్రితమైనటువంటి మనస్సులో ఉన్నాం.
కోరికలే గుర్రాలైతే అనే స్థితి అన్నమాట. కోరికలు గుర్రాలే.
కానీ ఎన్ని గుర్రాల మీద ఎక్కగలం?

అసలు రెండు పడవల మీద కాళ్ళు పెడితేనే ప్రమాదం అంటారు.
ఇప్పుడు రెండు గుర్రాలు కాదు, అనేక గుర్రాలు.

❀ గుర్రాల క్రిందపడి మనం నలిగిపోతున్నాం తప్ప,
ఏ గుర్రం మీదా నువ్వు స్వారీ చేయలేవు.



❀ మనకి వచ్చేటటువంటి బాధలన్నీ కూడా
నియంత్రణ లేనటువంటి మనస్సు వల్ల వస్తాయి.

❀ పాక్షిక నియంత్రణ మనస్సు ఉన్న వ్యక్తులు కొందరు ఉన్నారు.

-- వాళ్ళు ప్రపంచంలో చాలా గొప్పవాళ్ళుగా చెలామణి అవుతున్నారు.

-- వాళ్ళని 5 కేటగిరీస్‌లో విభజించాం.

① బిజినెస్‌మెన్

② పొలిటీషియన్స్

③ సైంటిస్ట్‌లు

④ అభినేతలు

⑤ సాహితీవేత్తలు

ఈ ఐదుగురికి కూడా మనలాంటి కోరికలే ఉన్నాయి.

❀ వాళ్ళ కోరికలు కూడా కంట్రోలేం లేదుకాని,
కొంతసేపు మాత్రము, కొన్ని విషయాలలో వాళ్ళు
ఫుల్ కంట్రోల్‌లో ఉంటారు. పాక్షిక కంట్రోల్.

ॐ అందుచేత ఈ ఐదు కేటగిరీస్‌లో మనం లేమనుకోండి,
అప్పుడు మనం ఏ కేటగిరిలో ఉన్నట్టు?

-- కచ్చితంగా అనియంత్రిత మనస్సే.

గుర్రం ఎక్కామో, పడతాం. అన్‌కంట్రోల్డ్.

**ఈ బిజినెస్‌మేన్ వాళ్ళూ, వీళ్ళూ?**

పాక్షిక కంట్రోల్.

ఓ అందువల్ల వాళ్ళు గురువులకి దగ్గర అవుతారు.

*ఎందుచేత అంటే,*

వాళ్ళు పార్షియల్లీ సక్సెస్‌ఫుల్.

"వాళ్ళనే పిలుస్తారు గురువుగారు,
డబ్బున్న వాళ్ళని తప్ప మిగతా వాళ్ళని చూడరు!"

❋ వాడికి మార్కులు వచ్చాయి.
నా మనస్సు కంట్రోల్‌లో ఉంచుకోగలనని వాడు ప్రూవ్ చేసుకున్నాడు.
వాడిది దారి తప్పయి ఉండవచ్చు. అర్థమౌతోంది కదా!

ఈ 5 కేటగిరీస్ వాళ్ళకి పాక్షికంగా నియంత్రితమైన మనస్సు ఉంది.

పాక్షిక కంట్రోల్ తర్వాత వచ్చే కేటగిరీ,
ఇప్పుడు అసలు కావలసిన కేటగిరి.

తెల్ల గుర్రం. వైట్ హార్స్

*తెల్ల గుర్రం అంటే అర్థమేమిటి అంటే,*

ఆరజ్జు - అర్జునా.
రజ్జు అంటే దారం, పాశం.

ఓ ఆరజ్జు అంటే, కోరికలు లేకుండా నువ్వు స్వారీ చేయగలగాలి.
ఈ నియంత్రణ ఉంటే సరిపోదు,

తెల్ల గుర్రం మీద స్వారీ చెయ్యాలి మళ్ళా.

-- నాకు ఏ కోరికలూ లేవు! శాంతంగా ఆ స్థిరమైనటువంటి మానసికస్థితిలో ఉండిపోయాను అంటే కుదరదు.



తెల్ల గుర్రమే అది. కారు ఉంది ఇంట్లో అంతే. ఏం లాభం!

*ఏం చెయ్యాలి నువ్వు?*

ఉపయోగించుకోవాలి.

ఆ ఉపయోగించుకునే విధానం నేర్చుకోవటానికి ఒక పరికరం కావాలి.

*ఏమిటా పరికరం అంటే,*

శరీరం. శరీరంతో కదా గుర్రం మీద ఎక్కుతావు.

మనస్సు, శరీరం ఒక కంట్రోల్‌లో ఉండాలి.

మనస్సుకి, శరీరానికి లింక్ ఉండాలి.

*ఇంతా కంట్రోల్ చేస్తే ఏమైందిట,*

❋ నీ శరీరము ఏ విధమైన కోరికలూ లేకుండా
మనస్సు యొక్క అధీనంలో ఉండి,
ఆ కల్కి అవతారం యొక్క పనిచేయడానికి సంసిద్ధత చూపిస్తుంది అంతే.
యూ ఆర్ రెడీ.

ఆ తరవాత ఆయనగారు రావాలి.

ఇంజన్ స్టార్ట్ చేశావు, అంతా బాగానే ఉంది.

*ఇంక ఆయన ఎప్పుడు వస్తాడు?*

ఖడ్గం చేతిలో ఉంటే.

ఖడ్గం అంటే ఏమిటి? జ్ఞానము, నాలెడ్జ్.

అందుచేత ముందు
ఈ జ్ఞాన సంపాదన కావాలి.

❋ జ్ఞాన సంపాదన ఉండి శరీరం పని చేయకపోయినా వేస్టే.

-- మనసు పనిచెయ్యక పోయినా వేస్టే.

-- ఇవన్నీ పనిచేస్తూ జ్ఞానం లేకపోయినా వేస్టే.

ఈ అవధూతలు, చాలా మంది యోగులు,
వాళ్ళకి ఈ అవతార ప్రాకాట్య జ్ఞానం లేదు.

వాళ్ళు చాలా గొప్పవాళ్ళు. వాళ్ళతో మనం ఎక్కడ పోల్చుకుంటాం? వాళ్ళ దగ్గర ఉన్న ఆరా ఉంటుందిగా, పవిత్రత ఉందిగా - నిప్పు ఉందిగా! అంటించుకోవచ్చు. అందుచేత వాళ్ళెవరూ పనికిరారు అనటం లేదు నేను.

ఇప్పుడు మీకు అర్థమైందిగా కల్కి అవతారం ఎలా పనిచేస్తుందో!

అనేక మంది గురువుల రూపంలో కల్కి అవతారం వచ్చేసింది.
మీరు ఏదైనా చేయగలిగితే,
ఆ కల్కి అవతారానికి సహాయపడండి.

*ఏ విధంగా సహాయపడాలి అంటే,*

☙ మొట్టమొదట మీరు ధ్యానములో సిద్ధులు అవ్వాలి.

-- ఆ ధ్యానము తర్వాత జ్ఞానం ఉండాలి.

*ఆ ధ్యానస్థితి ఎప్పుడు ఉండాలి?*

24 గంటలూ మీరు ధ్యానస్థితిలో ఉండాలి. 24 అవర్స్.

నిరంతరము నేను నా గురువునే చూస్తూ 12 ఏళ్ళు ఉన్నాను అంటాడు శిరిడీ సాయి. ఆ స్థితిలో ఉండండి.



*ఎవరా గురువు?*

నీలో ఉన్నటువంటి ఆ పరమ శాంతస్థితి,
అదే "కల్కి అవతారం".

*ఆ పరమ శాంత స్థితి ఉందే, అది ప్రకటీకరింపబడాలి.*

అది ప్రకటీకరింపబడటానికి కావలసినటువంటి విధి విధానాలు మనం మెల్లిమెల్లిగా మాట్లాడుకున్నా, అవగాహన చేసుకోవాల్సింది ఏమిటంటే,

☙ మానవ శరీరధారి అయినటువంటి ప్రతీ వ్యక్తీ కూడా
కల్కి అవతారానికి సహాయపడగలడు.

కల్కి అవతారము గురుపరంపరగా ఆవిర్భవించి ఉన్నది.

*గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః*
*గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః*

ఇదీ కల్కి అవతారం అంటే.

గురువే కల్కి అవతారము.

❋ అంధకారాన్ని పోగొట్టేటటువంటి,
కలిని పోగొట్టేటటువంటి అవతారము.

-- అంధకారము అన్నా, కలి అన్నా ఒకటే.

*ఆ కల్కి అవతారానికి మీరు సహాయపడాలి అంటే,*

*మీరు ఆ నిరంతర మౌనంలో ఉంటూ, అత్యంత సక్రియంగా ఉండాలి.*

❋✣❋